


## రాష్ట్ర స్థాయి పోటీలకు నర్సాపూర్ గురుకుల విద్యార్థుల ఎంపిక

**నర్సాపూర్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** నర్సాపూర్ గురుకుల పాఠశాల విద్యార్థులు అశోక్, ఈశ్వర్ అనే ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ట్రైబల్ వేల్ఫేర్ సొసైటీలో నిర్వహించిన జోనల్ లేవల్ గేమ్స్‌లో పాల్గొన్ననర్సాపూర్ గురుకుల పాఠశాల విద్యార్థులు అశోక్, ఈశ్వర్ లు ఈ నెల 17, 18, 19 తేదీల్లో అదిలాబాద్ ఊట్నూర్‌లో నిర్వహించిన పోటీల్లో అండర్14 కెటగిరిల 200 మీటర్ల రన్‌లోమొదటి స్థానం, షాట్‌పుట్ లో మొదటి స్థానం, డిస్క్ త్రోలో మొదటి స్థానం, 100 మీటర్లు, 400 మీటర్ల రన్‌లో రెండవ స్థానం అశోక్ సాదించాడని తెలిపారు. అదేవిధంగా అండర్ 17కెటగిరిల 100 మీటర్ల రన్‌లో ఈశ్వర్‌కు రెండవ స్థానం అబించగా ఈ ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈసందర్భంగా ఈ విద్యార్థులను ప్రిన్సిపాల్ రామ్మోహన్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, పిడి సుజాత, రాజు, రాము, షాన్వాచ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఆటోలో నుంచి కిందపడి విద్యార్థి మృతి

**వర్గల్, అక్టోబర్ 20 (ప్రభాతవార్త):** పాఠశాల విద్యార్థులను తీసుకెళ్తున్న ఆటోలో నుండి ఓ విద్యార్థి అదుపుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలై మృతిచెందిన సంఘటన అనంతగిరిపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. వేలూరు గ్రామానికి చెందిన దాచారం జశ్వంత్(10) అనే విద్యార్థి బొర్రగూడెం వద్ద ఉన్న ప్రైమరీ స్కూల్‌లో చదువుకుంటున్నాడు. రోజు మాదిరిగానే తోటి విద్యార్థులతో కలిసి గురువారం గ్రామానికి చెందిన ఓ ఆటోలో స్కూల్‌కు బయల్దేరారు. మార్గమధ్యలో అనంతగిరిపల్లి శివారులోకి చేరుకోగానే ఆటో డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో విద్యార్థి జశ్వంత్ ఆటోలో నుండి కింద పడ్డాడు. దీంతో జశ్వంత్‌కు తలకు, ముఖానికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం తూప్రాన్‌లోని ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స నిర్వహించారు. మెరుగైన చికిత్స కోసం కొంపల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యుడు పరిశీలించి విద్యార్థి జశ్వంత్ మృతిచెందినట్లు నిర్ధారించారు. విద్యార్థి తండ్రి నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు గౌరారం ఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు పృధ్వీరాజ్

## ధరణి వల్ల రైతుల భూముల్లో అవకతవకలు

**రాష్ట్ర అధ్యక్షులుపృధ్వీరాజ్**

**సదాశివపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** పట్టణంలోని తెలంగాణ మంజీర రైతు సమఖ్య కార్యాలయంలో గురువారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల పల్లి పృధ్వీరాజ్ మాట్లాడుతూ రైతు రుణమాఫీకి ముఖ్యమంత్రి కేసిఆర్ నాలుగు సంవత్సరాలు అయిన మాట ఇచ్చి, రైతుల వద్ద మాట నిలబెట్టుకొలేదన్నారు. రైతుల వ్యవసాయానికి అవసరమైన పరికరాలపై సబ్సిడీ ఎత్తివేసి రైతులపై భారం వేస్తున్నారని మండిపడ్డారు. ధరణి వల్ల ప్రభుత్వానికి ఆధాయం వస్తుంది కాని రైతుల భూముల అవకతవకలు సరి చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు పెంచి రైతులను ఆదుకోవాలన్నారు. భారీ వర్షా లతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. 60సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు 5వేల పెన్షన్‌ను మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో రైతు నాయకులు సంగిశెట్టి, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, నందు, రాజు, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేద్దాం.. అంతర్‌రాష్ట్ర దొంగల ఆటకట్టిద్దాం

**-కల్బర్గా ఎస్పి ఈశాపంత్, టిఎస్ డిఎస్పిలు**


సమావేశమైన రెండు రాష్ట్రాల పోలీసు అధికారులు

**జహీరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రాలు వేరైనా సమన్వయంతో పని చేస్తూ అంతర్ రాష్ట్ర దొంగల ఆటకట్టించాల్సిన అవసరం ఉందని కర్ణాటకలోని కల్బుర్గా జిల్లా ఎస్పి ఈశా పంత్, చించోళి డిఎస్పి బసవరాజన, జహీరాబాద్, తాండూర్, యాదగిరి డిఎస్పిలు వి రఘు, శేఖర్‌గౌడ్, బసవేశ్వర్లు నిర్ణయించుకున్నారు. గురువారం కర్ణాటక రాష్ట్రం కల్బుర్గా జిల్లా చించోలి డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో చించోలిలో కర్ణాటక, తెలంగాణ పోలీసులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కల్బుర్గా జిల్లా ఎస్పిఈశా పంత్, తెలంగాణలోని జహీరాబాద్, తాండూర్, యాదగిరి డివిజన్ డిఎస్పిలు జహీరాబాద్, తాండూర్, చించోలి, కొడంగల్, నారాయణపేట సిఐలతో పాటు సరిహద్దు పోలీసు ఠాణాల ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు రాష్ట్రాల పోలీసులు అధికారులు మాట్లాడుతూ అంతర్‌రాష్ట్ర నేరగాళ్ల ఆట కట్టించేలా రెండు రాష్ట్రాల పోలీసులు సమన్వయంతో పని చేసుకుందామన్నారు. ప్రమాదాలు, హత్యలు, గుర్తు తెలియని వ్యక్తులు మృతి చెందిన వివరాలను డివిజన్ పోలీసులకు తెలుపుకుంటే ప్రయోజనకంగా ఉంటుందన్నారు. వారెంట్లు, డ్రగ్ సరఫరా చేసే మాఫియాను పట్టుకునేందుకు రెండు రాష్ట్రాల పోలీసులు కలిసి కట్టుగా సహకరించుకుందాం అని నిర్ణయించుకున్నారు.

## కొత్వాన్‌పల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక


గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నికను నిర్వహిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు

**రేగోడ్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం కొత్వాన్‌పల్లి గ్రామ కాంగ్రెస్ పెద్దల సమక్షంలో, కాంగ్రెస్ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీని గురవారం నాడు ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షుడిగా భాస్క కిష్టయ్య, గ్రామా ఉపాధ్యక్షుడిగా తుక్కల కుమార్, గ్రామ సెక్రెటరీ తుక్కల కుమార్, గ్రామా సెక్రెటరీ ఉప్పరి రమేష్, గ్రామా జాయింట్ సెక్రటరీ బేగారి కిష్టయ్య, గ్రామా సలహాదారులుగా నాగిరెడ్డి, ఎంపీటీసీ, లక్ష్మయ్య, ఎంపీటీసీ నర్సింలు, ఎక్స్ ఎంపీటీసీ, యువజన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా భాస్క మురళి, ఉపాధ్యక్షునిగా సంజీవులు, గ్రామ సెక్రటరీగా మచ్కూరి హరీష్, జాయింట్ సెక్రటరీగా లంబాడి కిషన్ నాయక్ ట్రెజరరుగా తుక్కల రాజు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దిగంబర్ పటేల్, పిసిసి సభ్యులు మన్నూర్ కిషన్, జెడ్పిటీసీ యాదగిరి, కో-ఆప్షన్ మెంబర్, చోటు భాయ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, ఎంపీటీసీ, మాజీ ఎంపీటీసీ నర్సింలు, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య నాయకులు, సాయిలు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అగ్ర నేతరాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో యాత్ర కొనసాగుతున్న తరుణంలో యాత్రకు సంబంధించిన ఏర్పాట్లను రేగోడ్ మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించడం జరిగింది.

## ఓటర్‌కార్డుతో ఆధార్‌లింక్ చేసుకోవాలి : తహసీల్దార్

**జోగిపేట, అక్టోబర్20, ప్రభాతవార్త:**

ప్రతీ ఒక్క ఓటరు తమ ఓటర్‌కార్డుతో ఆధార్ అనుసంధానం చేసుకోవాలని అందోలు తహశీల్దారు సాగర్ మధుకర్‌రెడ్డి అన్నారు. గురువారంనాడు జోగిపేటలోని తహశీల్దారు కార్యాలయంలో అన్ని రాజకీయపార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇంకా ఆధార్‌తో అనుసంధానం కాని ఓటర్ల జాబితా చాలా ఉందని, గ్రామాల్లో ప్రతిఒక్కరు తమకు ఓటర్‌కార్డుతో ఆధార్ లింకు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ విషయంలో అన్నిపార్టీల నాయకులు గ్రామాల్లో తమ తమ నాయ కులు, కార్యకర్తలకు తెలియచెప్పాలని సూచించారు. మండలంలో ఇప్పటివరకు అరవై ఏడు శాతం మాత్రమే ఆధార్ అనుసంధానం జరిగినట్లు తెలిపారు. ఇకపోతే మండలంలో పదిహేను వందలకు పైగా ఓట్లు ఉన్న పోలింగ్ స్టేషన్లు ఏమీలేవని, అలాగే స్పెషల్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరంకూడా లేదని తెలిపారు. ఈ సమావేశంలో ఎలక్షన్ డిటి కరుణాకర్ రావు పలుపార్టీల నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా పోలీసు అమరవీరుల

# దినోత్సవం వేడుకలు

**శివ్వంపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పుర స్కరించుకొని శివ్వంపేట మండల కేంద్రంలో స్థానిక పోలీసులు గురువారం నిర్వహించిన తాలూ కా స్థాయి వాలీబాల్ టౌర్నమెంట్‌ను జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు ఎస్పీ క్రీడా మైదానంలో క్రీడాకారుల ను పరిచయం చేసుకొని ఆమె చేతుల మీదుగా టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ముఖ్య అతిథిగా వచ్చిన ఎస్పీ రోహిణి ప్రియదర్శినికి జ్ఞాపికను అందజేశారు. రెండు రోజుల ముందునుండే తూప్రాన్ సీఐ శ్రీధర్, శివ్వంపేట ఎస్ఐ రవికాంత్‌రావులు టౌర్నమెంట్ కోసం ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. ఈ టౌర్నమెంట్‌లో పాల్గొనడానికి నియోజకవర్గంలోని ఆయా మండలాల నుండి 46 జట్లు నమోదు చేసుకున్నాయి. ఈ సందర్భంగా ఎస్పీ ప్రియదర్శిని మాట్లాడుతూ క్రమశిక్షణతో క్రీడాకారులు క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరిస్తే తప్పకుండా లక్ష్యాన్ని సాధిస్తారన్నారు. పోలీసు శాఖ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి మాట్లాడుతూ గెలుపు ఓటములను సహజంగా తీసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారుల సౌకర్యార్థం టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వ్యాపారవేత్త కొడకంచి శ్రీనివాస్‌గౌడ్ దగ్గరుండి అన్నదాన వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యనరకమంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్, ఎస్ఐ రవికాం త్‌రావు, ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మా వెంకటేష్, మాజీ సర్పంచి స్రవంతి కుమార్‌గుప్త, వార్డు సభ్యులు ఇసుగారి శ్రీను, వంజరి కొండల్, జ్యోతి సింహం, పంబాల సంతోష్, పోచాగౌడ్, నాయకులు రవినాయక్, కె. రవీంద ర్‌గౌడ్, షేక్ అలీ, ఇసారపు శ్రీనుగౌడ్, ముద్ద గళ్ల రాజు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు దేవకృప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి వ్యాయామ ఉపాధ్యాయులు ఆంజనేయులు వ్యాఖ్యాతగా వ్యవహ రించారు.

### జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

### ఫ్రెండ్లీ పోలీస్‌కు ప్రజలు సహకారం అందించాలి


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**శివ్వంపేట, అక్టోబర్20 ప్రభాతవార్త:** జిల్లాలో ఫ్రెండ్లీ పోలీస్‌గా పనిచేస్తూ అన్ని ప్రాంతాల్లోని ప్రజలకు పోలీస్ శాఖ పూర్తి రక్షణ కల్పిస్తుందని ఎస్పీ రోహిణి ప్రియదర్శిని స్పష్టం చేశారు. శివ్వంపేట గురువారం జరిగిన ఒక కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసు అమరవీరుల జ్ఞాపకాలు ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయనే విషయం ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. పోలీసులు ప్రజలం దరినీ తమ బంధువులుగా భావిస్తూ రాత్రింబవళ్లు సేవలు అందిస్తున్నారని, ఎటువంటి సమస్యలు ఉత్పన్నమైనా నేరుగా పోలీసులను ఆశ్రయించాలని ఆమె సూచించారు. సామాజిక మాధ్యమాలలో వస్తు న్న కథనాలను ఎవరూ నమ్మవద్దని, అవసరమైన నేరుగా తమ దృష్టికి తేవాలన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను విజయవంతం అయ్యే విధంగా ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. యువత క్రమశిక్షణతో ముందుకు వెళితే భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. ఈ కార్యక్ర మంలో తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, సీఐ శ్రీధర్, స్థానిక ఎస్ఐ రవికాంత్‌రావు తదితరులు ఉన్నారు.

### రాష్ట్ర రైతాంగానికి నీళ్లు ఇచ్చిన ఘనత

# నీటిపారుదల శాఖదే

**నీటిపారుదలశాఖ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్**


మాట్లాడుతున్న నీటిపారుదలశాఖ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ నాయకులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించి..రాష్ట్ర సిద్ధించిన తర్వాత సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు సూచనలు, సలహాలతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ కాళేశ్వరం ప్రాకెక్టును నిర్మించుకోవడం జరిగిందని తెలంగాణ నీటిపారుదలశాఖ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, రాష్ట్ర కార్యదర్శి నజీర్, టీఎన్జీ వ్సో జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కొమాండ్ల విక్రంరెడ్డి, నీటిపారుదల సంఘం జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్, కార్యదర్శి పానుగంటి శ్రీకాంత్‌లు అన్నారు. చిన్నకోడూరు మండల పరిధిలోని రంగనాయకసాగర్ అతిథిగృహంలో గురువారం తెలంగాణ నీటిపారుదలశాఖ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పా ల్గొని మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎంతో కష్టపడి తెలంగాణ రైతాం గానికి నీళ్లు ఇచ్చిన ఘనత నీటిపారుదలశాఖదేనని తెలిపారు. ఒక నాడు నీళ్లు దొరకని సిద్దిపేట ప్రాంతంలో నేడు రంగనాయకసారగ్, కొండపోచమ్మ, మల్లన్న సాగర్ నిర్మించుకోవడం జరిగిందన్నారు. రిజర్వాయర్ల నిర్మాణం సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు, ఇంజనీర్ ఇన్ చీఫ్ హరిరామ్ కృషితో పాటు ఇంజనీర్ల కృషి ఎంతో ఉందన్నారు. తెలంగాణలో నీటిపారుదలశాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర టీఎన్జీవోస్ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్‌ల దృష్టికి తీసుకెళ్లి సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల సహకారంతో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. నీటిపారుదలశాఖలో 14 మంది జూనియర్ అసిస్టెంట్‌కి సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతులు టిఎన్జీవో సహకారంతో ఇప్పించడం జరిగిందన్నారు.

**సమావేశంలో పలు తీర్మానాలు**

నీటిపారుదలశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, నీటిపారుదల శాఖలో నూతనంగా ఏర్పడిన డివిజన్‌లలో డివిజినల్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులను మంజూరు చేయాలని, నూతనంగా ఏర్పడిన ఈఎన్‌సి, సీఈ, సర్కిల్ ఆఫీసులలో ఎన్‌టిపిఎ పోస్టులు మంజూరు చేయాలని, ఉద్యోగులకు బకాయి ఉన్న డిఏలు విడుదల చేయాలని పలు తీర్మానాలు చేశారు. నీటిపారుదలశాఖలో ఇంజనీర్లకు ఉన్నటువంటి ఈఎస్ఐ స్కీమ్‌ని ఎన్జీవోలకు వర్తింపచేయాలని, జిల్లాలో పని చేస్తున్న నీటిపారుదలశాఖ ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, 14 మంది జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి ఇచ్చిన గజ్వేల్ యూనిట్ ఇంజనీర్ ఇన్ చీఫ్ హరిరామ్, టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్, కార్యదర్శి ప్రతాప్‌లకు కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ నాయకులు సురేందర్‌రెడ్డి, అశ్వక్ అహ్మద్, నరసింహులు, దుర్గయ్య, శశిధర్, బాలరాజు, సత్యనారాయణ, యాదగిరి, నరసయ్య, రఫికా, శ్రీహరి, అరిఫ్, సుల్తానా, జాఫర్ సలీం, రమేష్, నారాయణరెడ్డి, బుచ్చయ్య, శ్రీనివాస్, వెంకట్రావ్, రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీవనోపాధి యూనిట్లకు మహిళలు ముందుకు రావాలి

**గుమ్మడిదల, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల మహిళా సమాఖ్య సమావేశాన్ని రైతు వేధిక నందు గురువారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశములో జాతీయ గ్రామీణా జీవనోపాధుల మిషన్ (ఎన్ఆ ర్ఎల్ఎం) ద్వారా అమలు చేస్తున్న మోడల్ మండల సమాఖ్యలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ సంఘాలలో, స్వయంసహాయక సంఘాలలో రాబోవు 5 సంవత్సరాలలో సంఘాల సభ్యులు చేపట్టబోయే (8) కీలక అంశాలు (సామాజిక అంశాలు, ఆర్థిక అంశాలు, ఆరోగ్య అంశాలు, విద్య అంశాలు, జీవనోపాధి అంశాలు, సాంకేతిక అంశాలపైన తయారుచే సుకున్న ప్రణాళికలను అన్ని గ్రామా సంఘాల వారీగా చర్చించడం జరిగింది. దీని ద్వారా రాబోయే 5 సంవత్స రాలలో ప్రతి మహిళా సభ్యురాలు తాను అనుకున్న కల నెరవేర్చు కునేవి ధంగా చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సూర్యారావు పాల్గొనీ పలు అంశాలపై వివరిం చారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు చేయాలనీ, విఓ వారీగా తయారు చేసుకున్న ప్రణాళికలను పరిశీలించి ప్రతి అంశాన్ని ప్రాధాన్యత వారీగా నెరవేర్చుకోవాలని సూచించడం జరిగింది. జిల్లా నుండి డీపీఎంలు అంశము వారీగా క్రోడీకరణ గురించి సూచన చేయడము జరి గింది. సమావేశములో జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు జయశ్రీరాజ్, రవీందర్, కొము రయ్య, జిలాన లేఎంపీఎస్ రవిశేఖర్, సత్య నారాయణ, గుమ్మడిదల మండల ఏపీఎం శివకుమార్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.



గుమ్మడిదలలో మండల మహిళా సమాఖ్య సమావేశాన్ని నిర్వహిస్తున్న దృశ్యం


జాతీయ పైలేరియా పంపిణీ చేస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్, కలెక్టర్

## పైలేరియా నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జిల్లా పరిషత్ చైర్మన్, కలెక్టర్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** పైలేరియా నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జిల్లా వైద్య అరోగ్యశాఖ, కీటక జనిత వ్యాధుల నియంత్రణ శాఖ అధ్వర్యంలో నిర్వహించి జాతీయ పైలేరియా నివారణ కార ్యక్రమంలో పాల్గొని పైలేరియా నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2 యేండ్ల పై బడిన ప్రతి ఒక్కరూ పైలేరియా మాత్రలు వేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పైలేరియా నివారణ కోసం ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యారంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు. అంతకు ముందు జిల్లా పరిషత్ చైర్మన్, కలెక్టర్‌తో పాటు డిఎంఅండ్‌హెచ్ఓ కాశీనాథ్, అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ తదితరులు పైలేరియా నివారణ మాత్రలు వేసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్ పీవో, ఎన్‌విబిసిపి అడ్మినిస్ట్రేషన్ అఫీసర్ పవన్‌కుమార్‌రెడ్డి, కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి వెంకటయ్య, జిల్లా ప్రోగ్రామ్ అఫీసర్లు డాక్టర్ విజయరాణి, డాక్టర్ రజిని, డాక్టర్ వినోద్ బాబ్జి, డాక్టర్ అజిముద్దీన్, నవీనకుమార్, కొండయ్య, చక్రధర్, శ్రీనివాస్, రాజేందర్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కృషి


దివ్యాంగుల నుండి దరఖాస్తులు తీసుకుంటున్న నాయకులు

**అల్లాదుర్గం, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమ కోసం ఎన్నో కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని అల్లాదుర్గం నియోకవర్గ సాధన సమితి అధ్యక్షులు, బిజెపి నాయకులు కంచరి బ్రహ్మాం, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కాల రాములు పేర్కొన్నారు. గురువారం నాడు అల్లాదుర్గంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలో ప్రజల బాగోగులు చూస్తూ ప్రజల హృదయాల్లో నిలిచారని వారు గుర్తుచేశారు. దివ్యాంగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశంలో జరుగుతున్నాయని, ప్రభుత్వం అందించే పథకాలను అర్హులైన దివ్యాంగులు లబ్ధిపొందాలని వారు సూచించారు. ని రుపేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతూ అందరి సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతూ అందరి అభివృద్ధికి కృషి చేస్తున్న, అధికారులు ప్రధాని నరేంద్ర మోడీ గురించి మాట్లడకపోవడం విచారకమన్నారు. దరఖాస్తుల స్వీకరణ నాలుగు మండలాల ప్రజల కోసం ఈ కార్యక్రమం చేపట్టారని దీనికి అన్యుహస్పందన లభించిందని తెలియజేశారు. అనంతరం పలువురు దివ్యాంగులకు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో వారికి సహకరించి ఉపకరణాల కోసం నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో నాయులు సంతోష్ కుమార్, నక్క దుర్గయ్య, దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షులు కిష్టయ్య, టేక్మాల్, పెద్దశంకరంపేట్, రేగోడ్ మండలాలతో పాటు స్థానిక దివ్యాంగులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటాం

**జోగిపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో ఏ వార్డులో కూడా అపరిశుభ్రత నెలకొనకుండా చర్యలు తీసుకుంటామని, సాధ్యమైనంతమట్టుకు మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం బాగుండేలా చూస్తానని నూతనంగా కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రవికుమార్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడాకూడా పారిశుధ్యం విషయంలో సిబ్బంది అలక్ష్యం చేయకుండా చూస్తానని అలాగే ప్రజలుకూడా తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. అన్నివార్డుల నుం చి తడి, పొడి చెత్త సేకరణ జరుగుతుందని, ప్రజలు కూడా తడి, పొడి చెత్త వేరుచేసి ఇవ్వాలని ఆయన కోరారు. ఇకపోతే మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ నిషేధం విషయం లో కూడా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. ఇకపోతే మున్సిపాలిటీ ఆదాయం పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, ఇంటిపన్ను, నల్లా బిల్లులు వసూల్ళు చేస్తామన్నారు. నూతన భవన నిర్మాణాలకు సంబంధించి ఎవరైనా మున్సిపల్ సిబ్బంది అక్రమ వసూళ్ల చేస్తే తమ దృష్టికి తీసుకువస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

### పైలేరియా నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 20 (ప్రభాతవార్త):** ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పలేరియా వ్యాధి నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో గురువారం ఎంపిపి బాలేషంగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆరోగ్య శాఖ వారు అందించే బోదకాలు నివారణ మాత్రలను తప్పకుండా వేసుకొని పైలేరియా వ్యాధి నుండి రక్షణ పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మహేష్ కుమార్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు రజిని తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఆయుధాలను చూపుతున్న సీఐ మధు

## ప్రజా రక్షణే పోలీసుల లక్ష్యం : సిఐ

**మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** ప్రజా రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని సీఐ మధు పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణలో భాగంగా గురువారం ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థిని, విద్యార్థులు ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించారు. సీఐ మధు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆయుధాలను చూపించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ అధికారి, రైటర్, వైర్‌లెస్ తదితరాలపై అవగాహన కల్పించారు. పోలీస్‌స్టేషన్లకు దరఖాస్తు రాగానే తీసుకుంటున్న చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, షీ టీం బృందాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసులు ప్రజల రక్షణ కోసమే పనిచేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా సీఐ మధు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## మునుగోడులో గులాబీ జెండా ఎగరడం ఖాయం

**-టిఆర్ఎస్ పార్టీ యువత విభాగం మండల అధ్యక్షుడు సంతోష్‌రావు**



మాట్లాడుతున్న సంతోష్‌రావు

**కొల్చారం, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** మునుగోడు గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని టీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్‌రావు అన్నారు. గురువారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద సంతోష్‌రావు మాట్లాడుతూ ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయమని, మెజారిటీ కోసమే ప్రచారం చేస్తున్నామన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిపథకాలే ప్రభాకర్‌రెడ్డి గెలుపుకు దోహదపడతాయని ఆయన తెలిపారు. మునుగోడులో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నేతలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నేతలు సోమ నర్సింలు, కొమ్ముల సురేష్‌గౌడ్, కోనాపూర్ రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## చెరువు మత్తడిని పరిశీలించిన నీటిపారుదలశాఖ అధికారులు



మత్తడిని పరిశీలిస్తున్న నీటిపారుదలశాఖ అధికారులు

**బెజ్జంకి, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చీలాపూర్ గ్రామంలోగల ఊరచెరువు మత్తడి ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ధ్వంసమైన నేపథ్యంలో గురువారం నీటిపారుదలశాఖ అధికారులు శంకర్, సుమతిదేవి, జగన్, అంజయ్యలు మత్తడి కోతకు గురైన చెరువు కట్టను పరిశీలించారు. టెండర్ ప్రక్రియ పూర్తికాగానే రూ.19 లక్షలతో మత్తడి మరమ్మత్తు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాగుల మొండయ్య, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు

**జెఏసి, అఖిలపక్ష నాయకులు**



మాట్లాడుతున్న జేఏసి, అఖిలపక్షనాయకులు

**చేర్యాల, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** పట్టణంలోని పెద్ద చెరువు మత్తడిని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కబ్జాచేసి అడ్డుకున్న వారిపై అక్రమంగా కేసులు పెట్టిస్తే భయపడి ఊరుకుంటామని అనుకోవడం హీనమైన చర్య అని జేఏసి, అఖిలపక్ష పార్టీల నాయకులు ఆరోపించారు. గురువారం చేర్యాల జేఏసి, అఖిలపక్ష నాయకులు సిద్దిపేటలోని కోర్టుకు హాజరైన అనంతరం వారు మాట్లాడుతూ గతంలో పశువుల అంగడి స్థలాన్ని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కబ్జాచేసిన దానిపై పోరాటం చేస్తే అక్రమంగా 33 మందిపై కేసులు బనాయించాడని తెలిపారు. ఇలాంటి గుండా రాజకీయాలకు భయపడమని ఇది పోరాటాల గడ్డ అని హెచ్చరించారు. అధికార బలంతో ఏది చేస్తే అది అయిపోతుందని అనుకుంటున్నావో రాబోయే రోజుల్లో ఈ నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.

## పర్వతాపూర్‌లో వరిపంటపై క్షేత్రప్రదర్శన

**రామాయంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** అంతర్జాతీయ ఎరువుల అభివృద్ధి సంస్థ మరియు వాల్‌మార్ట్ సహకారంతో రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామంలో వరిపంటలో క్షేత్ర ప్రదర్శన మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ సైంటిస్ట్ మరళీమోహన్, మనిదీప్ మాట్లాడుతూ వరి పంటలో ముఖ్యంగా కాండం తొలుచు పురుగు ఆకుచుట్టు పురుగు ప్రభావం వల్ల దిగుబడిలో 20 నుండి 30 శాతం తగ్గే అవకాశం ఉన్నందున ప్రారంభ దశనుండే లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయడం, వేప సంబంధిత నూనెను పిచికారి చేయడం, తాడు లాగడం, పక్షి స్థావరాలను ఏర్పాటు చేడం ఈ పద్ధతులన్నీ చేసిన తర్వాత మాత్రమే చివరి ప్రయత్నంగా రసాయన పద్ధతిలో పురుగు యొక్క నివారణ చర్యలుచేపట్టాలని రైతులకు సూచించారు. కానీ రైతులు కేవలం రసాయన పురుగు మందులు అధికమోతాదులో వాడటం వల్ల నేల, నీరు, వాయు కాలుష్యంతో పాటుగా పిచికారీ చేసేటువంటి రైతుల యొక్క ఆరోగ్యంపై తీవ్ర దుష్పరిణామాలు ఉన్న నేపథ్యంలో రైతులు సూచించిన మేరకే పురుగు మందులు వాడాలని మోతాదు మించి పురుగు మందులు వాడినట్లయితే పురుగులకు రోగనిరోధక శక్తి పెరిగి వీటి నివారణకు ఎక్కువ మోతాదులో మందులు పిచికారిచేసుకోవాల్సి ఉంటుందన్నారు. దీని వల్ల రైతు యొక్క పెట్టబడి ఖర్చులు పెరుగుతాయని, కావున రైతులు పురుగు యొక్క తీవ్రతను ప్రారంభ దశలోనే గుర్తించి తగు మోతాదులో మందులు పిచికారి చేసినట్లయితే సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ ఎరువుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఎన్ఆర్ 15048 వరి పంటను పరిశీలించి ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయికృష్ణ, రైతులు, సంస్థ ప్రతినిదులు పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

**టిపిసిసి ఉపాధ్యక్షుడు సురేష్ షెట్కార్**



మాట్లాడుతున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు సురేష్ షెట్కార్

**పెద్దశంకరంపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ షెట్కార్‌తో కలిసి మాట్లాడారు. వచ్చే నెల 6వ తేదీన రాహుల్ గాంధీ పాదయాత్ర నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రవేశిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని పెద్దశంకరంపేట, నిజాంపేట, బాచపల్లి, మాసన్‌పల్లి మీదుగా యాత్ర కొనసాగుతుందన్నారు. ఒక్క నారాయణఖేడ్ నియోజకవర్గం నుండే 50 వేల నుండి 60 వేల మంది రాహుల్‌గాంధీ పాదయాత్రలో పాల్గొంటారని తెలిపారు. పాదయాత్ర విజయవంతానికి పెద్దఎత్తున సన్నాహక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా పది రోజుల ముందునుండే గ్రామ గ్రామాన వాల్ రైటింగ్, వాల్ పోస్టర్లు, కర పత్రాల ద్వారా ప్రచారాన్ని ఉధృతం చేస్తామన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్రలో యువత పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించడం, భారత్‌ను ఏకం చేయడమే రాహుల్ గాంధీ పాదయాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకరయ్యస్వామి, తాహెర్, రాయిని మధుసూదన్, జనార్ధన్, జైహింద్‌రెడ్డి, జహంగీర్, జైపాల్, మహిపాల్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎంపి భూర నర్సయ్యగౌడ్‌కు ఘనస్వాగతం పలుకున్న బిజెపి నేతలు

## భూర నర్సయ్యగౌడ్‌కు ఘనస్వాగతం

**నర్సాపూర్, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** మాజీ ఎంపి భూర నర్సయ్యగౌడ్ ఢిల్లీ నుండి రాష్ట్రానికి వస్తున్న సందర్భంగా గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బిజెపి నేత వాల్దాస్ మల్లేష్‌గౌడ్ గురువారం శంషాబాద్ విమానాశ్రయంలో ఆయనకు ఆహ్వానం పలికారు. బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపి భూర నర్సయ్యగౌడ్ ఢిల్లీకి వెళ్లి బిజెపిలో చేరిన అనంతరం మొదటిసారిగా రాష్ట్రానికి వస్తున్న సందర్భంగా వాల్దాస్ మల్లేష్‌గౌడ్ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకొని ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడి పరిపాలన, ప్రజా సంక్షేమ పథకాలు అమలు తీరు ప్రతి ఒక్కరికి నచ్చి బిజెపిలోకి వచ్చేలా చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హత్నూరమండల అధ్యక్షులు నాగప్రభుగౌడ్, జిల్లా ఐడి సెల్ కోకన్వీనర్ బాస్కర్, బిజెపి నాయకులు నాగరాజు, గిరి, లింగం తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎన్నికల్లో రెడ్డిలకే టికెట్లు ఇవ్వడం దారుణం

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం**

**రామాయంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** నేటి తెలంగాణ సమాజంలో బీసీలకు ఇప్పటికీ కూడా అన్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీలు రెడ్డిలకు టికెట్లు ఇవ్వడం పట్ల ఆయన ఖండించారు. అధిక సంఖ్యలో ఉన్న బీసీలకు టికెట్లు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే బీసీల పట్ల చిత్తశుద్ధి ఏ ఒక్క పార్టీకూడా చూపించలేకపోతుందన్నారు. బీసీ అభ్యర్థి నిలబడకపోవడం ఓ విధంగా నిరాశేఅన్నారు. జనబా దామాషా ప్రకారం చట్టసభల్లో బీసీ ప్రజాప్రతినిధులు ఎక్కువమంది ఉండాలని పేర్కొన్నారు. కానీ ఏ పార్టీ కూడా బీసీలకు టికెట్లు ఇవ్వకపోవడంతో పాటు ఇచ్చిన కూడా వారి స్థానంలో అగ్రవర్ణాలకి పెద్దపీట వేసి గెలిపించడం జరుగుతుందని ఆయన ఆరోపించారు. బీసీల అభివృద్ధి కోసం ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు ఎంతోమంది బీసీ నాయకులు బీసీల కోసం పోరాటాలు చేడయం జరగుతుందన్నారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు బీసీల జనాభా దృష్టిలో పెట్టుకుని తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన అధికారులు

**నర్సాపూర్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న అభివృద్ధి పనులను గురువారం పబ్లిక్ హెల్త్ ఈఈ వీరప్రతాప్, మున్సిపల్ కమిషనర్ చాముండేశ్వరి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో నిర్మిస్తున్న వివిధ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సదరు కాంట్రాక్టర్‌కు, అధికారులకు సూచించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు, కార్యక్రమంలో మున్సిపల్ ఏఇ కృష్ణయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ భూపాల్, కాంట్రాక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.

## కాగజ్‌మద్దూర్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛభారత్



స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న విద్యార్థులు

**నర్సాపూర్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాగజ్‌మద్దూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, ఏకలవ్య గ్రామీణా వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులతోకలిసి స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో, వీధుల్లో పరిశుభ్రం చేశారు. అంతేగాకుండా పాఠశాలలో ఉన్న చెత్తాచెదారాలను తీసివేసి పరిశుభ్రం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, వ్యవసాయ పరిశోధనా గ్రామీణ వికాస్ ఫౌండేషన్ సభ్యులు అనిత, జబీనా, అలేఖ్య శ్వేత, వినీత, సింధూజ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పార్ట్ టైం బోధన ఫ్యాకల్టీకి దరఖాస్తుల ఆహ్వానం

**కొల్చారం, అక్టోబర్20 ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, మెదక్ (కొల్చారం)లో కెమిస్ట్రీ, బోటనీ సబ్జెక్ట్స్‌లో పీజీ, ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు గాను తగిన అర్హతలు గల అభ్యర్థినిలు అర్హత జిరాక్స్ ధ్రువపత్రాలతో ఈ నెల 22వ తేదీ శనివారం సాయంత్రం 5.00 గంటలలోపు కళాశాలలో దరఖాస్తులు సమర్పించగలరని టీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీ ప్రిన్సిపాల్ శిరీష గురువారం ఒక ప్రకటనతో తెలిపారు. ఇతర వివరాలకు 7995010678 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## ఖర్గే విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన రొండ మల్లారెడ్డి

**శివ్వంపేట, అక్టోబర్20 ప్రభాతవార్త:**

ఏఐసిసి జాతీయ అధ్యక్ష ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు మల్లికార్జున ఖర్గే ఘన విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నేత రొండ మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ అపార అనుభవం, పరిపాలన దక్షత కలిగిన మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ ఎల్లప్పుడూ చెప్పే మాట దళితులను అధికంగా రాజకీయాల్లోకి రానింపజేసేది కేవలం కాంగ్రెస్ పార్టీయే అని, పెద్దకుర్చి వేసేది కాంగ్రెస్ పార్టీయే అని, ఆ మాటను నేడు మరోసారి సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ నిరూపించారన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాత్రమే అందరికీ అవకాశాలు వస్తాయనే దానికి ఖర్గే అధ్యక్ష విజయమే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే అత్యంత ప్రజాస్వామ్యం ఉంటుందన దానికి ఈ ఎన్నికలే నిదర్శనమని, బాబు జగ్జీవన్‌రామ్ అనంతరం మళ్లీ ఒక దళిత నాయకుడు కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా ఎన్నికవడం చాలా సంతోషదా యకమని పేర్కొన్నారు. పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లిఖార్జున ఖర్గేకు రొండ మల్లారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నాగేశ్వరరావు, సంతోష్‌రెడ్డి ఉన్నారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

## ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం

**రామాయంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** రామాయంపేట మండల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం నాడు ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షులుగా మెట్టు శేఖర్, ప్రషధాన కార్యదర్శిగా జి. నాగేశ్వర్‌రావు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా మన్నె వెంకటస్వామి, చిట్యాల వెంకటరెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## రామాయంపేటలో కార్డన్ సెర్చ్

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 20, ప్రభాతవార్త :**



కాటన్ సెర్చ్ నిర్వహిస్తున్న సీఐ చంద్రశేఖర్‌రెడ్డి

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు ఎస్‌సి కాలనీలో గురువారం సీఐ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో 32 మంది పోలీసులతో కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. కార్డాన్ సెర్చ్‌లో 50 ద్విచక్ర వాహనాలు పట్టుబడ్డాయని, సరైన ధృవపత్రాలు లేనందున వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. వాహనదారులు సరైన ధృవపత్రాలు చూపితే వాహనాలు వదిలిపెడతామని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా వహనం యొక్క పత్రాలను కలిగిఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎస్ఐ రాజేష్, చేగుంట ఎస్ఐ ప్రకాష్‌గౌడ్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులు నగదు రహిత చెల్లింపులు చేయాలి : ఎఇ

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** కరెంటు బిల్లులు చెల్లించే వినియోగదారులు నగదు రహిత చెల్లింపులు చేయాలని విద్యుత్ శాఖ ఏఈ పెంట్యానాయక్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ వినియోగదారులు ఎక్కడైనా, ఎప్పుడైనా, ఎవరి బిల్లులైనా ఆన్‌లైన్‌లో చూసుకొని చెల్లించుకునే వెసులుబాటు ఉందని విద్యుత్ బిల్లులు చెల్లించడానికి విద్యుత్ కార్యాలయం వెళ్లకుండా ఇంట్లోనే కూర్చుని కరెంటు బిల్లు ద్యూతేది రాకముందే ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా చెల్లించే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. బిల్లులు తేదీ లోపలనే ప్రింట్ తీసి ఇవ్వడం జరుగుతుందన్నారు.

## కొల్చారం పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

**కొల్చారం, అక్టోబర్20 ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని కొల్చారంలో పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ నిర్వహించారు. గురువారం పాపన్నపేట ఎస్ఐ విజయ్ నారాయణ ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థినిలకు పోలీసుల విధుల గురించి అవగాహన కల్పించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే పోలీసులు చర్యలు తీసుకుంటారని, తమకు, తమ కుటుంబ సభ్యులకు, తమకు తెలిసిన ఎవరికైనా ఇబ్బందులు కలిగినప్పుడు నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని, ఒకవేళ రాని యెడల డయల్ 100 కు ఫోన్ చేస్తే తమ సిబ్బంది మీ వద్దకు వచ్చి సమస్య పరిష్కరిస్తారని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు సంబంధించి ఎఫ్ఐఆర్, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ, సీఐ, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీ, డైరెక్టర్ ఇన్స్‌పెక్టర్ జనరల్ డీఐజీ, అడిషనల్ డీజీపీ, డీజీపీ వరకు పోలీస్ శాఖకు సంబంధించిన క్రింది స్థాయి నుండి పైస్థాయివరకు ఉన్న హోదాలను విద్యార్థులకు క్లుప్తంగా తెలి పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు తారాసింగ్, వాణి, కానిస్టేబుళ్లు మహేష్, దత్తు, సాయిబాబా, సౌందర్య, యాదమ్మ, దయానంద్ పాల్గొన్నారు.

## మునుగోడులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

**కొల్చారం, అక్టోబర్20 ప్రభాతవార్త:**

మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పాల్గొన్నారు. గురువారం మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామంలో నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి చౌటుప్పల్ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, అల్లాపురం గ్రామ అధ్యక్షులు బొడ్డు గాలయ్యలతో కలిసి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వమించారు. టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. అలాగే కొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకానలు వివరిస్తూ కారు గుర్తు ఓటు వేసి సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలన్నారు. మునుగోడు ప్రజలు కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరని, గులాబీ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచి భానుప్రకాష్‌రెడ్డి, శివ్వంపేట ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, టీఆర్ఎస్ నాయకులు రవితేజారెడ్డి తదితరులు ఉన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

## ఖర్గే విజయం పట్ల ఆవుల రాజిరెడ్డి హర్షం

**కొల్చారం, అక్టోబర్20 ప్రభాతవార్త:** అఖిలభారత కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్ష ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు మల్లికార్జున ఖర్గే ఘన విజయం సాధించడం పట్ల టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అపార అనుభవం, పరిపాలన దక్షత కలిగిన మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. సోనియాగాంధీ ఎప్పుడూ చెప్పే మాట దళితులను అధికంగా రాజకీయాల్లోకి రాణింపజేసేది కేవలం కాంగ్రెస్ పార్టీయే అని, పెద్దకుర్చి వేసేదీ కాంగ్రెస్ పార్టీయే అని, ఆ మాటను నేడు మరోసారం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ నిరూపించారన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాత్రమే అందరికీ అవకాశాలు వస్తాయనే దానికి ఖర్గే అధ్యక్ష విజయమే నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే అత్యంత ప్రజాస్వామ్యం ఉంటుందనడానికి ఈ ఎన్నికలే నిదర్శనమని, బాబు జగ్జీవన్‌రామ్ అనంతరం మళ్లీ ఒక దళిత నాయకుడు కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా ఎన్నికవడం సంతోషదాయకమని పేర్కొన్నారు. పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లిఖార్జున ఖర్గేకు ఆవుల రాజిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## కాళ్లకల్‌లో నాభి శిలకు పూజలు

**మనోహరాబాద్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలో కొద్దిరోజుల క్రితం బొడ్రాయి (నాభి శిల) ప్రతిష్టించారు. కాగా గురువారం వేద పండితులతో పురోహితులు వేణుగోపాల్‌శర్మ ఆధ్వర్యంలో నాభిశిల వద్ద హోమ గుండాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. నాభి శిలకు అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నత్తి మల్లేష్, ఎంపీటీసీ లావణ్య, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేష్, ఉప సర్పంచి రాజు యాదవ్, పంచాయితీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దేవిశెట్టి

**బెజ్జంకి, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన చాడ రాంరెడ్డి ఇటీవల మృతి చెందగా గురువారం బాధిత కుటుంబీకులను ఉమ్మడి ఏపి మాజీ టెస్కాబ్ చైర్మన్ దేవిశెట్టి శ్రీనివాస్ రావు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరిలు పరామర్శించారు. వారి వెంట సర్పంచ్ సీతలక్ష్మి, నాయకులు భూమయ్య, చాడ వెంకట్‌రెడ్డి, మ్యాకల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి

**బెజ్జంకి, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** పశువుల్లో వ్యాప్తి చెందుతున్న లింపి స్కిన్ వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బెజ్జంకి క్రాసింగ్, చీలాపూర్, చీలాపూర్‌పల్లి గ్రామాల్లో లింపి స్కిన్ వ్యాధి నివారణకు పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో లింపి స్కిన్ వ్యాధి లక్షణాలు నోటీ, ముక్కుల నుంచి ద్రవాలు, శరీరమంతా పొక్కులు వస్తాయన్నారు. వ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. అధిక జ్వరం వస్తే మరణాలు సంభవించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు టేకు తిరుపతి, రాగుల మొండయ్య, ఎరవెల్లి మమత, పశువైద్యా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఫైలేరియా మాత్రలు వేసుకోవాలి : ఎంపిపి

**బెజ్జంకి, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ విధిగా ఫైలేరియా నివారణ మాత్రలు తీసుకోవాలని ఎంపిపి లింగాల నిర్మల అన్నారు. గురువారం బెజ్జంకి, తోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫైలేరియా నివారణ మాత్ర పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఫైలేరియా నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె దోమకాటు వల్ల ఫైలేరియా వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. దోమలు కాటు వేయకుండా దోమ తెరలను వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్యాధికారులు నజీమున్నీసా, కీర్తన మాట్లాడుతూ 22వ తేదీ వరకు ఫైలేరియా నివారణ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బోధకాలు వ్యాధి ఉన్న వారు విధిగా మాత్రలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ద్యావనపల్లి మంజుల, బోయినపల్లి నర్సింగరావు, జెల్ల ఐలయ్య, ఎంపిటిసిలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల్లో చేపపిల్లలను విడుదల చేసిన ముదిరాజ్‌లు

**చేర్యాల, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేసిన 93 వేల చేప పిల్లలను ముదిరాజ్‌లు గురువారం చెరువుల్లో వదిలారు. అనంతరం సొసైటీ అధ్యక్షుడు యాట నాగయ్య, పట్టణ అధ్యక్షుడు చింతల రవి మాట్లాడుతూ ముదిరాజ్‌ల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జనగామ నియోజకవర్గంలోని చెరువులు, కుంటలను గోదావరి జలాలతో నింపి అటు రైతన్నలకు, ఇటు మత్స్యకార్మికులకు ఉపాధిని కల్పించారన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు యాటయాదగిరి, పట్టణకోశాధికారి చింతల పర్శరాములు, సభ్యులు పాక పర్శరాములు, పుల్లన్నగారి బిక్షపతి, చెక్క మల్లయ్య, యాట బిక్షపతి, చింతల సత్తయ్య, పొన్నం పరమేశ్వర్ పాల్గొన్నారు.

## అనుమతులు లేని భవనాలకు నోటీసులు



నర్సాపూర్‌లోని ఓ భవనం వద్ద అనుమతి పత్రాలు చూస్తున్న కమీషనర్ చాముండేశ్వరి తదితరులు

**నర్సాపూర్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** పట్టణంలో అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు జారీ చేశామని మున్సిపల్ కమీషనర్ చాముండేశ్వరి తెలిపారు. గురువారం సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేసిన ఇంటి కాంపౌండ్ వాల్‌ను కూల్చివేయడం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన భవనాలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నిర్ణీత సమయంలోపు అనుమతుల కై దరఖాస్తులు చేసుకొని అనుమతులు పొందాలన్నారు. అక్రమంగా నిర్మాణాలను గుర్తించి అట్టివాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ మేరకు టిఎస్‌బిపాస్ నందు దరఖాస్తు చేసుకొని ఇంటి నిర్మాణానికి అనుమతి పొందిన అనంతరం నిర్మాణాలను చేట్టాలని మున్సిపల్ కమీషనర్ చాముండేశ్వరి వెల్లడించారు.

**పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా....**

## నిజాంపేటలో రక్తదాన శిబిరం

**నిజాంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా గురువారం నిజాంపేట పోలీస్‌స్టేషన్‌లో పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామాయంపేట సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, మరియు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, దాదాపు 100 మందికి పైగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారని అన్నారు. పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది గ్రామస్థులు, మండల యువకులు నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్ఐలు ప్రతాప్, లక్ష్మి, గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మీనర్సింలు, గేమ్‌సింగ్, ఉపసర్పంచ్ కొమ్మాట బాబు, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మెన్ దేమె యాదగిరి, గ్రామస్థులు కిష్టారెడ్డి, నసీరుద్దిన్, రాజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, మావురం రాజు, లింగంగౌడ్, తీగల శ్రీనివాస్‌గౌడ్, జిపి స్వామి, సిద్దరాంరెడ్డి, లక్ష్మణ్, ఆముద రాజుతో పాటు ఆయా గ్రామాల యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు



మాట్లాడుతున్న నాచగిరి ఆలయ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**వర్గల్, అక్టోబర్ 20 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు నాచగిరి లక్ష్మీనృసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి పేర్కొన్నారు. వర్గల్ మండలంలోని అంబర్‌పేట గ్రామంలో పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి రూ.12 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయగా గురువారం ఆలయ నిర్మాణానికి స్థలపరిశీలన చేశారు. ఈ సందర్భంగా కొట్టాల యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వం దేవాలయాల నిర్మాణానికి కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు. ముదిరాజ్‌ల ఐక్యతతోనే పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి బాటలు పడినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల అధ్యక్షుడు శ్రీరాం నర్సింలు, గ్రామ అధ్యక్షుడు మన్నె మాణిక్యం, మల్లేశ్, రమేష్, మధు, బాగయ్య, శ్రీరామ్, మల్లేశ్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌టిపి అసెంబ్లీ కోఆర్డీనేటర్‌గా శివనాగేంద్ర



వైఎస్సార్‌టిపి అధినేత షర్మిలకు పుష్పగుచ్ఛం అందిస్తున్న శివనాగేంద్ర

**హుస్నాబాద్, అక్టోబర్ 20,ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం మోత్కులపల్లి గ్రామానికి చెందిన గుగులోతు శివనాగేంద్ర వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నియోజకవర్గకోఆర్డినేటర్‌గా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత వైఎస్ షర్మిల గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా శివనాగేంద్ర మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, గ్రామ గ్రామాన ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వాడుక రాజగోపాల్,పిట్ట రాంరెడ్డి, భూమిరెడ్డిలు పాల్గొన్నారు.

## బ్యాంక్ మేనేజర్ పొరపాట్లతో రైతులకు అన్యాయం

**బిజెపి మండల అధ్యక్షుడు వెంకటేశం**



మాట్లాడుతున్న వెంకటేశం

**కోహెడ, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** ఎస్‌బిఐ మేనేజర్ టోనీ చేసిన పొరపాట్లతో క్రాఫ్ట్‌లోన్ రుణాలు రెన్యూవల్ చేసినా చేయనట్టుగా చూపడంతో 300 మంది రైతులకు నష్టం జరిగిందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఖమ్మంపల్లి వెంకటేశం ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మాట్లాడారు. రైతులు తీసుకున్న క్రాఫ్ట్ రుణాలు సక్రమంగా చెల్లించి రెన్యూవల్ చేసుకున్న రైతులకు బ్యాంక్ మేనేజర్ చేసిన తప్పిదం వల్ల కేంద్ర ప్రభుత్వం తిరిగి పావలా వడ్డీ రైతులకు అందించేది కోల్పోతున్నారని తెలిపారు. బ్యాంక్ మేనేజర్ మండల రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని చెప్పారు. రైతులకు జరిగిన నష్టపరిహారం తప్పు చేసిన బ్యాంకు మేనేజర్‌తో కట్టించాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జగన్‌యాదవ్, శ్రీనివాస్, రజినీకాంత్‌రెడ్డి, తిరుపతి, రాంచంద్రారెడ్డి, సుమన్‌యాదవ్, రైతు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు కాంగ్రెస్‌దే : ఆంక్షరెడ్డి



తంగెడిపల్లిలో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న ఆంక్షరెడ్డి

**మర్కుక్, అక్టోబర్ 20 (ప్రభాతవార్త):** మునుగోడులో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మునుగోడు నియోజకవర్గంలోని తంగెడిపల్లి 15వ వార్డులో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఆమె గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ అని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీయే కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ 3న మునుగోడులో జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని విన్నవించారు. ఆమెతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ సారథ్యంలోనే రాష్ట్రం అభివృద్ధి

**-మునుగోడులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కన్నాయాదవ్**

**గజ్వేల్, అక్టోబర్ 20 (ప్రభాతవార్త):**

మునుగోడు నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నికల్లో భాగంగా గురువారం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యాదవ సంఘం గజ్వేల్ మండల అధ్యక్షుడు కన్నాయాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజల ధరికి చేరుతున్నాయని, మునుగోడులో జరిగే ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని, అన్ని కులాలకు సమాన ప్రాముఖ్యత కల్పించారన్నారు. ముదిరాజ్‌లకు చేప పిల్లలు, యాదవులకు గొర్రెల పంపిణీ లాంటి కార్యక్రమాలు ఎన్నో చేశారన్నారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మన్నె వెంకటేశం, మెతుకు సాయిబాబా, ఎల్ల వెంకటేశం, క్యాసారం కృష్ణ, మైనార్టీ నాయకుడు యూనుస్ తదితరులు పాల్గొన్నారు.



కారు గుర్తుకు ఓటువేయాలని ప్రచారం నిర్వహిస్తున్న కన్నాయాదవ్

# తొగుట మండలాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

**తొగుట, అక్టోబర్ 20, ప్రభాతవార్త :**

తొగుట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషిచేస్తానని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మండల పరిధిలోని తుక్కాపూర్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ స్లాబ్‌పనులను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధికి సహకరించాలన్నారు. కమిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు సర్పంచ్ చిక్కుడు చంద్రం, వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చిక్కుడు చంద్రం, లింగాల శ్రీలత స్వామి చంద్ర, వార్డు సభ్యులు మురళి, బాలరాజు, నాయకులు లక్ష్మారెడ్డి, స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**ఎఫ్‌పిసి ఫారాల పంపిణీ**

మండల పరిధిలోని లింగాపూర్‌లో ఎఫ్‌పిసి ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకున్న సభ్యులకు గురువారం ఫారాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బిక్కనూరి రజిత శ్రీశైలం యాదవ్, ఎఫ్‌పిసి జిల్లా కో-ఆర్డినేటర్ స్వామి డైరెక్టర్స్ ప్రదీప్, సంజీవ్, లింగాపూర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తపై అవగాహన కలిగి ఉండాలి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్, అక్టోబరు 20,ప్రభాతవార్త**

తడి పొడి చెత్తలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. గురువారం పట్టణంలోని 19,20వ వార్డుల్లో కౌన్సిలర్లు బొజ్జ హరీష్, వాల సుప్రజనవీన్‌రావు ఆధ్వర్యంలో ప్రజలకు తడి పొడి చెత్తలపై అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సివి రామన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులతో కలసి ఇంటింటికి తిరిగి చెత్త ద్వార కలిగే నష్టాలను వివరించారు. తడి చెత్తతో ఇళ్లల్లోనే కంపోస్టు ఎరువులు తయారుచేసుకుని మొక్కలకు వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆకుల వెంకట్ కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్, కమిషనర్ రాజమల్లయ్య, అధికారులు నాగరాజు,జాలిగం శంకర్, రవికుమార్ పాల్గొన్నారు.

**బోదకాలు, నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ**

హుస్నాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి, 5,20వ వార్డుల్లో బోదకాలు, నులి పురుగుల నివారణ మాత్రల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమ కుట్టడం వల్ల బోధకాల వ్యాధి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎంపిపి లకావత్ మానససుభాష్, గోవిందరవి,పెరుక భాగ్యరెడ్డి,మాజీ ఎంపిపి ఆకుల వెంకట్,డిప్యూటి డిఎం అండ్ హెచ్‌వో కస్తూరి సౌమ్య,ఆసుపత్రి సూపరిండెంట్ రమేష్‌రెడ్డితో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బోధకాలు మాత్రలు వేసుకోవాలి : ఎంపిపి

**కోహెడ, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** రెండేళ్ల పైబడిన వారితో పాటు ప్రతి ఒక్కరూ భోదకాలు నివారణ మాత్రలు వేసుకోవాలని ఎంపిపి కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. మండల పరిధిలోని అరెపల్లిలో జాతీయ ఫైలేరియా వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. ఫైలేరియా నివారణ మాత్రలు ప్రతి ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ యేడు 5 కొత్త బోధకాలు వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరిగిందన్నారు. మండలంలో 400 మంది బోధకాలు వ్యాధిగ్రస్తులు ఉన్నారని విధిగా నివారణ మాత్రలు వేసుకోవాలన్నారు. మూడు రోజుల పాటు మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాధి నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లావుడియా సరోజన దేవేందర్, డాక్టర్ విజయరావు, పంచాయతీ కార్యదర్శి వజీర్మియా, ఎఎన్ఎం స్వరూప, సునీత, ఆశ కార్యకర్త లావణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** అనారోగ్యంతో లేదా ప్రమాదవశాత్తు మరణించిన భవన నిర్మాణ బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, టిపిసిసి సభ్యులు దరిలిపల్లి చంద్రం డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో పేద కుటుంబానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు వంగ గోపాల్‌రెడ్డి మరణించడంతో గురువారం బాధిత కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం రూ.11 వేల ఆర్థిక సహాయం అందించారు. భవన నిర్మాణ బాధిత కుటుంబీకులు అధైర్యపడాల్సిన అవసరం లేదని భవన నిర్మాణ కార్మిక సంఘం అండగా ఉంటుందన్నారు. రెక్కాడితే డొక్కాడని భవన నిర్మాణ కార్మికుల బతుకులు అగమ్యగోచరంగా మారాయన్నారు. మరణించిన భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని లేనియెడల పోరాటాలకు సిద్ధమవుతామన్నారు.

## బాధిత కుటుంబానికి చెలిమి ఫౌండేషన్ చేయూత

**వర్గల్, అక్టోబర్ 20 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణానికి చెందిన చెలిమి ఫౌండేషన్ 33వ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వర్గల్ మండలం తునికి ఖాల్సా గ్రామానికి చెందిన బింగి శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా భార్య లక్ష్మి, పిల్లలు సాయిరాం, రుషికేశ్, లోహితలు వీధినపడ్డారు. వీరు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటుండగా ఈ విషయాన్ని యాట ఆంజనేయులు ఫౌండేషన్ దృష్టికి తీసుకురాగా గురువారం బాధిత కుటుంబానికి రూ.3,500 నిత్యావసర సరుకులతోపాటు రూ.6,500 నగదును అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ తల్లి తండ్రి లేని అనాథలు ఎవరైనా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు గుర్రం తులసిదాస్, జనరల్ సెక్రటరీ మంగలిపల్లి కిరణ్‌కుమార్, కోశాధికారి దొంతుల ఆనంద్, ఫౌండేషన్ సభ్యులు గుర్రం శ్రీకాంత్‌చౌదరి, గుంటుకు శ్రీనివాస్, చేపూరి సంతోష్, యాట ఆంజనేయులు, మాజీ ఎంపిపి ఎనుమల రామకృష్ణారెడ్డి, పెద్దూరి శ్రీనివాస్, తూము దేవేందర్, భువనగిరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పెద్దపీట

**వర్గల్, అక్టోబర్ 20 (ప్రభాతవార్త):** గుక్కెడు నీళ్ల కోసం గోసపడ్డ తెలంగాణకు ప్రాజెక్టుల నిర్మాణాలతో, సంక్షేమ పథకాలతో అన్నం పెట్టే స్థాయికి ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి చేశారని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని సమీకృత కార్యాలయంలో నియోజకవర్గంస్థాయిలో 198 మంది కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 ఏళ్ళలో జరగడని అభివృద్ధి ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి దేశానికే ఆదర్శంగా నిలిపారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులమత భేదాలు, పేద, ధనిక భేదాలు లేకుండా అందరూ సమానమే అని సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం కెసిఆర్‌దే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతరమేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సర్పంచ్ గోపాల్‌రెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, గడా ముత్యంరెడ్డి, చిట్టి దేవేందర్‌రెడ్డి, ఉప్పల మెట్టయ్య పాల్గొన్నారు.

## ఇంద్రసేనారెడ్డికి ఘన నివాళులు

**తొగుట, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** తొగుట జడ్పీటిసి స్వర్గీయ ఇంద్రసేనారెడ్డి చేసిన సేవలు మరవలేనివని రైతుబంధు మండల అధ్యక్షులు బోధనం కనకయ్య అన్నారు. స్వర్గీయ జడ్పీటిసి ఇంద్రసేనారెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంద్రసేనారెడ్డి బతికి ఉన్నంత కాలం పార్టీకి ప్రజలకు ఎంతో సేవ చేశారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుతారి రమేష్, బిక్కనూరి శ్రీశైలం, బండారు రమేష్‌గౌడ్, తగరం అశోక్, రణం భాస్కర్ పాల్గొన్నారు.



ఇంద్రసేనారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



మహిళలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**హుస్నాబాద్, అక్టోబరు 20,ప్రభాతవార్త:** మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని భూమిక ఉమెన్స్ కలెక్టీవ్ ప్రతినిధి అశాలత అన్నారు. గురువారం హుస్నాబాద్‌లో ముందడుగు ఆదర్శ మహిళ ఫెడరేషన్,భూమిక ఉమెన్స్ కలెక్టివ్ హైదరాబాద్ వారి ఆర్థిక సహాయంతో మహిళలకు,ఫెడరేషన్ కమిటి సభ్యులకు మహిళలకు ఉన్న చట్టాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలతో పాటు పిల్లలకు చట్టాలు, మహిళా హెల్ప్‌లైన్, పోలీస్ సేవలు, షీటీమ్‌తోపాటు కౌన్సిలింగ్ విధానాల గురించి వివరించారు.కార్యక్రమంలో భూమిక ఉమెన్స్ ప్రతినిధులు వాసవి,రిసోర్స్ పర్సన్ ,న్యాయవాధి కిరణ్,షీటీమ్ సభ్యులు ఏఎస్ఐ మల్లేశం, సంపత్,టీమ్ ఇంచార్జీ రజిత,సఖి,లక్ష్మి,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫైలేరియా నివారణ మందులు పంపిణీ



మందులు పంపిణీ చేస్తున్న ఎంపిపి మానసుభాష్

**హుస్నాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** ఫైలేరియా వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేసుకోవడం కంటే దాని నివారణకు ముందుగా మాత్రలు వేసుకోవడం మేలు ఎంపిపి లకావత్ మానససుభాష్ అన్నారు. గురువారం హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్,జిల్లెలగడ్డ,బల్లునాయక్‌తండా గ్రామాలలో ఫైలేరియా నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాత్రలు పంపిణీ చేసిన తాను సైతం మాత్రలు వేసుకున్నారు.ఫైలేరియా వ్యాధి నిర్మూళనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తుందని ప్రతీ ఒక్కరు ఈ మాత్రలు వేసుకుని వ్యాది బారిన పడకుండా జాగ్రత్త పడాలన్నారు. కార్యక్రమంలో మీర్జాపూర్ సర్పంచ్ తరాల లతమహేందర్,జిల్లెలగడ్డ సర్పంచ్ లావుడ్య స్వరూపలింగానాయక్,ఇస్లావత్ రజితరాజేందర్,డిప్యూటి డిఎం అండ్ హెచ్‌వో డా కస్తూరి సౌమ్యతో పాటు ఆయా గ్రామాల ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**మాలపల్లిలో...**

బోధకాల నిర్మూలన మాత్రలను ప్రతి ఒక్కరూ వేసుకోవాలని సర్పంచ్ బత్తుల మల్లయ్య అన్నారు. గురువారం హుస్నాబాద్ మండలం మాలపల్లి గ్రామంలో ఇంటిట తిరుగుతూ ఉచిత మాత్రలను ఆశవర్కర్ రాజేశ్వరి, అంగన్వాడి టీచర్ సరోజనలతో కలసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ వేసుకోవాలని వారికి సూచాంచిరు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కల్పన తదితరులు పాల్గొన్నారు.

## బోధకాల వ్యాధి నివారణ మందుల పంపిణీ

**రాయపోల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అనాజిపూర్ గ్రామంలో గురువారం బోదకాల వ్యాధి నివారణ మాత్రలు డబ్ల్యూహెచ్ఓ డాక్టర్ గోపాల్, గజ్వేల్ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో సర్పంచ్ శోభ చేతుల మీదుగా మందులను పంపిణి చేసారు.అలాగే మండల పరిధిలోని తిమ్మక్కపల్లి గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఇప్ప లక్ష్మి, రైతు బంధు మండల అధ్యక్షులు రేకుల నరసింహారెడ్డి లు బోదకాల వ్యాధి నివారణ మాత్రలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంటింటికి వెళ్లి వయస్సు, ఎత్తు ఆధారంగా మాత్రల పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. దోమ కాటు ద్వారా వచ్చే బోదకాల ద్వారా తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని, నివారణ కోసం ప్రతి ఒక్కరూ మాత్రలు వేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఇప్ప దయాకర్, అశావర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

**రాయపోల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** ఆధ్యాత్మికతతో ప్రతి వ్యక్తి మానసిక ప్రశాంతత అలవర్చుకోవచ్చని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు, అంకిరెడ్డిపల్లి, వీరానగర్ గ్రామాల సర్పంచ్ వెంకటనర్సింహా రెడ్డి అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం, బొడ్రాయి ప్రతిష్ట మొదటి వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ హనుమాన్ హోమం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటనర్సింహారెడ్డితో పాటు గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో హోమం, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ.. ప్రతిఒక్కరూ దైవ చింతనను పెంపొందించుకొని ప్రశాంత జీవనం కొనసాగించాలన్నారు. అంకిరెడ్డిపల్లి, వీరానగర్ గ్రామాల ప్రజలను ఎల్లప్పుడూ సుఖసంతోషలతో ఉండేలా చూడాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఆనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తున్న సర్పంచ్



ఆయిల్‌ఫామ్ మొక్కను పరిశీలిస్తున్న హన్మంతరావు

## ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులకు మేలు

**-రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ హన్మంతరావు**

**మర్కుక్, అక్టోబర్ 20 (ప్రభాతవార్త):** సబ్సిడీపై ప్రభుత్వం అందజేస్తున్న ఆయిల్‌ఫామ్ సాగును రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ హన్మంతరావు తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఎర్రవల్లి, నర్సన్నపేట, ఇప్పలగూడెం, మర్కుక్ తదితర గ్రామాల్లో ఉద్యానవన శాఖ అధికారులతో కలిసి ఆయిల్‌ఫామ్ తోటలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం డ్రిప్‌కు 90 శాతం, మొక్కలను రాయితీలపై అందిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం మండలంలోని పలు గ్రామాల్లో సాగుచేసిన ఆయిల్‌ఫామ్ తోటలకు, రైతులకు మేలు జరుగుతుందని, మిగతా రైతులు కూడా ఆయిల్‌ఫామ్ తోటలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆర్థికంగా బలోపేతం చెందాలని కోరారు. అలాగే కూరగాయల పంటలపై కూడా మొగ్గు చూపాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గడా అధికారి ముత్యంరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రామలక్ష్మి, ఆయిల్ ఫేడ్ సంస్థ అధికారులు, నెటాపిమ్ ప్రతినిధి సుబ్బారావు, మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు భాగ్యబిక్షపతి, మాధవి రాజిరెడ్డి, ప్రసన్నసుధాకర్‌రెడ్డి, వార్డుసభ్యులు గీసు మల్లేశం, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరం

**-మున్సిపల్ చైర్మన్ రాజమౌళి**

గజ్వేల్, అక్టోబర్ 20 (ప్రభాతవార్త): ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరమని, క్రీడల్లో మెలకువలు నేర్చుకునేందుకు శిక్షణా కేంద్రాలు ఉపయోగకరంగా ఉంటాయని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. ఈనెల 20 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు 45 రోజుల పాటు కబడ్డీ శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజమౌళి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, నేడు మారుతున్న సమాజంలో ప్రతి ఒక్కరూ ఏదో రకమైన అలసటకు గురవుతున్నారని, రోగాల భారిన పడకుండా ఉండాలంటే క్రీడలు ఆడాలన్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివకుమార్ మాట్లాడుతూ క్రీడల్లో మెలకువలు నేర్చుకునేందుకు ఇలాంటి శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కబడ్డీ శిక్షణలో పాల్గొని గజ్వేల్‌కు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ సలహాదారు దేశబోయిన నర్సింలు, కబడ్డీ కోచ్ మహేష్, అసిస్టెంట్ కోచ్ బాలకృష్ణ, మేనేజర్లు బాబు, శ్రీను, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీమ్ బృందం

**హుస్నాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** ఈవ్‌టీజింగ్, ఉమెన్ ట్రాఫికింగ్, బాల్య వివాహాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలతో పాటు విద్యార్థులకు ర్యాగింగ్ లాంటి విశయాలపై గురువారం హుస్నాబాద్ మండలంలోని జిల్లెలగడ్డలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు షీటీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మల్లేషం ఆధ్వర్యంలోని బృందం పాఠశాలలను సందర్శించి అవగాహన కల్పించారు. ఆపద సమయంలో 100కు డయల్ చేయలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో షీటీం బృందం సభ్యులు రజిత,దుద్యానాయక్,పాఠశాల ప్రిన్సిపాల్ మంగళపల్లి శ్రీనివాస్‌తో పాటు అధ్యాపక బృదం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీచేసిన సర్పంచ్

**మర్కుక్, అక్టోబర్ 20 (ప్రభాతవార్త):** విద్యార్థులకు పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించాలని సర్పంచ్ మాధవిరాజిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నర్సన్నపేట ప్రాథమిక పాఠశాలను గురువారం ఆమె సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులకు ఫైలేరియా మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు కావడంతో వారి కోసం ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా వడ్డించాలని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, రెండు జతల దుస్తులు, పాఠ్య పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తుందని, అర్హులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సర్పంచ్ మాధవిరాజిరెడ్డి

## తండ్రి మార్గంలో రాహుల్ గాంధీ

**నందిగామ అక్టోబర్20,ప్రభాతవార్త :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర ఈనెల 30న నందిగామ మండలంలో అడుగు పెడుతున్న నేపథ్యంలో గురువారం నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింలు ఆధ్వర్యంలో పార్టీ బలాన్ని చూపేలా మండలం దాటేదాక చేయాల్సిన ఏర్పాట్లపై కార్యకర్తలతో సన్నాహల సమావేశం నిర్వహించారు. అన్నివర్గాల ప్రజలు సంస్కృతి,సంప్రదాయాలు ఉట్టి వేశాధారణతో కులవృత్తుల వారిని సమీకరణ చేసి ద్విగిజయం చేసేలా ప్రణాళికను రూపొందించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు మాట్లాడు తూ...దేశ ప్రజల ఐక్యత కోసం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ద్వారా మండల కాంగ్రెస్ శ్రేణులలో కొత్త ఉత్సాహం తీసుకోస్తుందన్నారు.

**IN THE COURT OF THE V SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT HYDERABAD**
**O.S. No.894 OF 2018**

Between:
**Sri. A. Srishdar** ...Plaintiff
And
**Sri. B. Ganesh Yadav** ...Defendant

To
**Sri. B. Ganesh Yadav** S/o Sri. Anjaiah, R/o C/o St. Asis Talent School, Kothur Village, Mulugu Mandal, Medak District, Telangana State.

Take Notice that the above named Plaintiff has filed the above O.S.No.894/2018, for recovery of amount, before the Hon'ble V Senior Civil Judge, City Civil Court, Hyderabad, against the Defendant. The same is posted for your appearance on 03.11.2022 at 10.30 A.M. if you fail to appear in person or through an Advocate, you will be set ex-parte and the matter will be decided in your absence.

//BY THE ORDER OF THE COURT//

**N. GANGADHAR,**
**R. PRABHULINGAM**
**Advocates**
3-4-424, II Floor, Rahul Towers, Adj: Blood Bank, Narayanaguda, Hyderabad-500029.
**Mobile: 99480 93379**



మునుగోడు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## మునుగోడు ప్రచారంలో ఎమ్మెల్యే బిజి బిజీ

**పటాన్‌చెరువు, అక్టోబరు 20, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా మునుగోడు శాసన సభ ఉప ఎన్నికలను పురస్కరించుకుని చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఎన్నికల ప్రచారంలో పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి బిజి బిజీగా ఉన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని, అమలు చేస్తున్న పథకాలను చూసి టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతు పలకాలని ప్రజలకు వివరిస్తున్నారు. వార్డులోని హోటళ్లలోకి, వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి వ్యాపారుల, రైతుల కష్టసుఖాలను అడగి తెలుసుకుంటూ టిఆర్ఎస్‌కు ఎందుకు బలపర్చాలో వివరిస్తున్నారు. పటాన్‌చెరువు నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులతో కలిసి తనకు బాధ్యతలు అప్పగించిన 1,13వ వార్డుల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ ఓటర్లను జాగృతం చేస్తున్నారు.

## ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు ఆయుధాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, అక్టోబరు 20, ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన పాపన్నపేటలోని పోలీసు ఠాణాలో గురువారం విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించారు. గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు (3వందల మంది) పాల్గొనగా ఎస్ఐ విజయ్‌కుమార్ చట్టాలపై, ఆయుధాలపై వివరించారు. అమరవీరుల త్యాగాలపై వివరించారు. పోలీసు ఠాణాలోఉన్న రిషప్సన్, రక్షక బరాధికారి గది, రైటర్ గది, ఆయుధాల గదులను విద్యార్థులకు చూయించి పరిచయం చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ గాలయ్య, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రమోహన్, నరేందర్, వీరేశం, మధు, అశోక్, సుభాష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**గుమ్మడిదల, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం, వీరన్నగూడెం గ్రామంలో పాహతాది బేడం హఠాత్తు మరణం చెందింది. ఇట్టి విషయాన్ని టిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకొని వారి కుటుంబానికి అంత్యక్రియలకు చిట్కుల్ సర్పంచ్ నీలం మధు 5 వేల రూపాయలు కుటుంబ సభ్యులు షేక్ ఫకీర్, షేక్ జాఫర్ గుమ్మడిదల మండల ఎన్ఎంఆర్ యువసేన సభ్యుల ద్వారా అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేశారు.గుమ్మడిదల మండల ముదిరాజ్ సంఘం కోశాధికారి తుల్జాపురం వీరేష్, ముదిరాజ్, కార్యదర్శి చింతల వీరేశ్, పి సత్యనారాయణ, పి శేఖర్, ఎస్ జంగిర్, ఎస్ అలీం, ఎం అమరేశ్వర్, సాదక్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన పథకం ప్రారంభం



మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రారంభించిన ధనుంజయ్ గౌడ్

**అల్లాదుర్గం, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా మధ్యాహ్నం భోజనం సౌకర్యం కల్పిస్తుంది. గత కొంత నెలల నుండి భోజన సౌకర్యం కల్పించడం లేదు. వంటకు కావాల్సిన వస్తువుల ధరలు పెరగడంతో వంట మనుషులు ఎవ్వరు కూడా ముందుకు రావడం లేదని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందక సతమతమవుతున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం రాంపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో గురువారం నాడు మధ్యాహ్న భోజనం ప్రారంభించినట్లుగా ప్రధానోపాధ్యాయులు దనుంజయ పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్ను దృష్టిలో ఉంచుకొని పౌష్టిక ఆహారం అందక వారి యొక్క ఎదుగుదలపై ప్రభావం పడుతుందని, చదువులపై సరైన దృష్టిని పెట్టక పోవడాన్ని గమనించి ఈ నిర్ణయం తీసుకొని విద్యార్థులకు పౌష్టికాహారం అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దనుంజయ, జనార్ధన్, నాగరాజు, సర్పంచ్ భూలక్ష్మి, సిఆర్‌పి కిషన్, పాఠశాల చైర్మన్ శ్రీనివాస్, దుర్గ ప్రసాద్, రాణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలి

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రభుత్వం అందజేస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ విద్యలో రాణించాలని గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామ జడ్పీ పాఠశా లలో గురువారం విద్యార్థులకు నూతన దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగిం ది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య లో రాణించేందుకు విద్యార్థులు చక్కగా చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఎంపిటీసీ బోద్దు వినోద, ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు డి. ఆంజనేయులు, జి. బాస్కర్, జువ్వ స్వామి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

**యాచారం, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 22న రాచకొండ పోలీస్ కమీషనర్ మహేష్ భగవత్ ఆధ్వర్యంలో అంబర్‌పేట హెడ్‌క్వార్టర్ నందు రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు స్టేషన్ హౌజ్ ఆఫీసర్ లింగయ్య తెలిపారు. అమరులైన పోలీస్ వారిని స్మరించుకుంటూ వారి కోసం మన వంతుగా రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలన్నా రు. రక్తదానం చేయాలనుకునే వారు 22న ఉదయం 9 గంటలకు యాచారం పోలీస్ స్టేషన్ వద్దకు వస్తే వారిని పోలీస్ వారి వాహనంలో అంబర్‌పేటకు తీసుకెళ్తామన్నారు.

### రాహుల్‌గాంధీ పాదయాత్రతో షాద్‌నగర్‌కు పూర్వవైభవం

**- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందెమోహన్**

**షాద్‌నగర్, అక్టోబర్ 20, (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర షాద్‌నగర్ మీదుగా వెళ్తుండటంతో షాద్‌నగర్‌లోని ప్రతి కార్యకర్త, నాయకులు పాదయాత్రను దిగ్విజయం చేయడానికి ఎంతగానో ఎదురుచుస్తున్నారని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందెమోహన్ అన్నారు. గురువారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... రాహుల్ గాంధీ పాదయాత్రతో నియోజకవర్గం ఇంఛార్జ్ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం రాబోతుందని ఆయన పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్రకు యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## వ్యవసాయాధికారికి సన్మానం

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 20 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండలంలో గతకొంత కాలంగా వ్యవసాయాధికారిగా విధులు నిర్వహించిన మల్లయ్య బదిలీపై వెళ్తుండడంతో జగదేవ్‌పూర్ మండల ఫర్టిలైజర్ దుకాణదారులు గురువారం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు మాసూరి దర్గయ్య వ్యవసాయాధికారి మల్లయ్యను శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతికొద్ది కాలంలోనే మండల రైతులకు మంచి సలహాలు, సూచనలు అందించి ఎప్పటికీ అందుబాటులో ఉండి సేవలు అందించిన అధికారి మల్లయ్య అని అన్నారు.

## జగదేవ్‌పూర్ వ్యవసాయాధికారిగా వసంతరావు

జగదేవ్‌పూర్ మండల వ్యవసాయాధికారి మల్లయ్య బదిలీ కావడంతో నూతన వ్యవసాయాధికారిగా వసంతరావు బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వసంతరావును వ్యాపారస్తులు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు మాసూరి కావ్యదర్గయ్యలు శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. దుకాణదారులు నాగరాజు, విజయ్, మహిపాల్, ఏఈఓలు భాను, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి సిఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

**తలకొండపల్లి అక్టోబర్20,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కరీనా బేగంకు మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే చేతు ల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సిఎల్ శ్రీని వాస్ యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,టిఆర్ఎస్ రాం పూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిన్న హరి మోహన్ రెడ్డి,చంద్రధన ఎంపిటిసి సుధాకర్ రెడ్డి,రైతు సమన్వయ సమితి కమిటీ అధ్యక్షుడు కటికల యాదయ్య,ఆలయ దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీశైలం,కటికల శేఖర్,నరసింహ రెడ్డి,టిఆర్ఎస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో మృతుడి కుటుంబానికి..

**తలకొండపల్లి అక్టోబర్20,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మీసాల శ్రీను ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో భార్య పిల్లలు దుఃఖ సాగరంలో మునిగిపోవడంతో టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షు డు ఎన్నం మోహన్ రెడ్డి తన వంతుగా 50కెజీల బియ్యం,సర్పంచ్ వరలక్ష్మీ రాజేందర్ రెడ్డి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందిం చడం కాకుండా రైత బీమా రూ.5లక్షలను త్వరలోనే ప్రభుత్వం ద్వారా అందించడానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు.బాధిత కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని తెలిపారు.

## చెన్నారం గ్రామంలో గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం

**తలకొండపల్లి అక్టోబర్20,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధి. లోని చెన్నారం గ్రామపంచాయతీలో నిర్వహించిన గర్భకోశ వ్యాధి చికి త్స శిబిరానికి ముఖ్యఅతిథిగా ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నా లాపురం శ్రీనివాస్ రెడ్డి హాజరై పౌష్టికాహార మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి,తలకొండపల్లి వెటర్నరీ డాక్టర్ శంకర్,విజయ డైరీ మేనేజర్ రాధిక,నరేందర్ రెడ్డి, స్టాఫ్ నర్సింహ వార్డు మెంబర్లు రమేష్ నాయక్,నర్సింహ రైతులు మలయా,చంద్యా నాయక్,ఈదప్ రెడ్డి,బుచ్చిరెడ్డి,కళ్ల రాజేశ్వర్ రెడ్డి, పర్వతాలు ,తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మండల పరిధిలోని చెన్నారం గ్రామపంచాతీలోని బోడియ తండాకు చెందిన రాత్లావత్ కోమటి అనారోగ్యంతో మృతి చెందాడంతో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ..ఆర్థిక సాయంగా 3వేల రూపాయలను ఆమనగల్ మార్కెట్ కమిటీ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.అదే విధంగా 3వేల రూపాయలను చెన్నారం సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి,వార్డు మెంబర్ రమేష్ నాయక్,ఎర్ర చందు నాయ క్,నాయకులు ఈదప్ రెడ్డి,బుచ్చిరెడ్డి,చంద్యా నాయక్,నరసింహ,పాప నాయక్,తౌరియా,రామచందర్,కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

## స్రవంతిని గెలిపించి .. సోనియామ్మకు బహుమతిద్దాం

**-మునుగోడులో వీర్లపల్లి శంకర్ ప్రచారం**

**నందిగామ అక్టోబర్20,ప్రభాతవార్త :** మునుగోడు ఉప్పఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని భారీ మోజార్టీతో గెలిపించి ఎఐ సిసి అధినేత్రి సోనియాగాంధీకి బహుమతి ఇద్దామని షాద్‌నగర్ నియో జకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు.మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేర కు మునుగోడులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఊరూర ఇంటింటి ప్రచారం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అని,బం గారు తెలంగాణ రాష్ట్రం తెస్తానని మాయమాటలు చెప్పి మోసాల చేస్తు న్న కెసిఆర్‌ను నమ్మెదని ,టిఆర్ఎస్ అభ్యర్థిని చిత్తుగా ఓడించాలని ఓ టర్లను ప్రాధేయపడ్డారు.

## ఇండ్ల నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత

**తలకొండపల్లి అక్టోబర్20,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండలంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన మైసగిరి యాదమ్మ ,నరసింహ ఇంటి స్లాబ్ కోసం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ సీకులు ,కంకర అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత జ్యోతయ్య ,మండల కోఆప్షన్ మెంబర్ ఇమ్రాన్ సింగి ల్ విండో డైరెక్టర్ యాదయ్య,వార్డు మెంబర్ వెంకటయ్య, విఠల్, కోటేష్,నాయకులు రంగయ్య, మల్లేష్, జంగయ్య పాల్గొన్నారు.

## రైతులు యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు పొందాలి

**షాబాద్, అక్టోబర్ 20, ప్రభాతవార్త :**

రైతులు యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు పొందాలని సేవా స్ఫూర్తి పౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో సేవాస్ఫూర్తి పౌండేషన్, జై కిసాన్, సుగుణమాల రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. సంఘం డైరెక్టర్ లింగం, మాజీ ఎంపీ పీ వెంకటయ్య, రైతులు రాజు, సుదర్శన్, నర్సింహ్మా, శేఖరయ్య ఉన్నారు.

## విద్యార్థులకు ఆన్‌లైన్‌లో వ్యాసరచన పోటీలు

**యాచారం, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన ధైర్యవంతులైన పోలీసులకు గుర్తు చేసుకుంటూ ఈ నెల 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు స్టేషన్ హౌజ్ ఆఫీసర్ లింగయ్య తెలిపారు. ఈ వ్యాసరచన పోటీలు రెండు విభాగాల్లో నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. మొదటి విభాగంలో 5వ తరగతి నుండి ఇంటర్మీడియెట్ స్థాయి విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పౌరుల పాత్ర అనే అంశంపై, రెండవ విభాగంలో డిగ్రీ ఆపై విద్యార్థులకు సైబర్ నేరాలను నిరోధించడంలో పౌరులు మరియు పోలీసుల పాత్ర అనే అంశంపై ఆన్‌లైన్‌లో వ్యాసరచన పోటీలను నిర్వహిసు_న్నట్లు తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు విద్యార్థులు తమ వ్యాసాలను ఆన్‌లైన్‌లో పంపాలన్నారు.రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎంపిక చేసిన మూడు ఉత్తమ వ్యాసాలకు పోలీస్ కమీషనర్ చేతుల మీదుగా బహుమ తులను ప్రధానం చేస్తారని ఆయన తెలిపారు.



విత్తనాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

## రైతులకు శనగ విత్తనాల పంపిణీ : డిసిఎంఎస్ చైర్మన్

**జహీరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** పట్టణంలోని డిసిఎంఎస్ రైతు సేవా కేంద్రంలో గురువారం రైతులకు శనగ విత్తనాలను పంపిణి చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడంతో పాటు వ్యవసాయ పెట్టుబడి కోసం రైతు బంధును అమలు చేస్తున్న ఘనత దేశంలో ఒక్క తెలంగాణలోనే కొనసాగుతోందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, ఇప్పపల్లి సొసైటీ చైర్మన్ కిషన్ పవార్, ఝరాసంగం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుభాష్‌రావు, జహీరాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండప్పన, మున్సిపల్ మాజీ చైర్మన్ మంకాల్ సుభాష్, నాయకులు రంజోల్ వైజ్యనాథ్, తంజీమ్, విజయ్‌కుమార్, రాములు నేత, జహంగీర్, నర్సింహాగౌడ్, నీల వెంకటేశం, సంతోష్‌పాటిల్, వెంకటేశం, ప్రభు పాటిల్, రంజోల్ బాసిత్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ఆశ కార్యకర్తలకు అవగాహన




ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పొంది ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంత్‌రావు అన్నారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సవేఆధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్ శశిధర్‌రెడ్డి సూచల మేరకు గురువారం పట్టణంలోని దుర్గాబాయి మహిళా వికాస కేంద్రంలో ఆశా కార్యకర్తలకు చట్టలపై న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హన్మంత్‌రావు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గ్రామాల్లో తమ సేవలను అందిస్తారని, అయితే గ్రామాల్లోని ప్రజలకు సైతం చట్టాలపై అవగాహన ఉండేలా కార్యకర్తలు తమ వంతుగా సేవలందించాలన్నారు. కార్యక్రమంలో దుర్గాబాయి మహిళా వికాస కేంద్రం మేనేజర్ సుగుణ, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిసిలను అవమానించిన మంత్రికి గుణపాఠం చెబుతాం

**-మెదక్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సత్యనారాయణ**



మాట్లాడుతున్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ

**పాపన్నపేట, అక్టోబరు 20, ప్రభాతవార్త:** బిసీలను అవమానించిన మంత్రి జగదీష్‌రెడ్డికి మునుగోడు ఉప ఎన్నికల్లో తగు గుణపాఠం చెప్తామని మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు, మునుగోడు ఉప ఎన్నికల నాంపల్లి మండల ఇంచార్జి బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ హెచ్చరించారు. బిసీల పట్ల చులకనగా మాట్లాడిన మంత్రి జగదీశ్‌రెడ్డికి ఉప ఎన్నికల్లో బుద్ది వచ్చేలా చేయాలని సూచించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిసీల ఓట్లు టిఆర్ఎస్‌కు అవసరం లేదని మంత్రి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని దుయ్యబట్టారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డికి ఓట్లు వేసి టిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలని మునుగోడు నియోజకవర్గ ప్రజలకు వినతి చేశారు.

## నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 20,(ప్రభాతవార్త):**

విద్యార్థులకు నాణ్యమైన బోజనాన్ని అందించాలని చౌదరిగూడ సర్పంచ్ వెంకటస్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యహ్న బోజనాన్ని ఆయన పరిశీలించారు. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం అందిస్తున్న సదుపాయాలను వారికి అందించాలని తెలిపా రు. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మెను ప్రకారం ప్రతి రోజు బోజనాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ డైరెక్టర్ జబ్బా ర్, శ్రీనివాసాచారి, కొండి యాదయ్య, పడకంటి వెంకటేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాలిపోయిన గుడిసెలను పరిశీలించిన చైర్‌పర్సన్

**శంకర్‌పల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త :**

అగ్ని ప్రమాదంలో కాలిపోయిన గుడిసెలను శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి లోని టవర్ దగ్గర బుధవారం సాయంత్రం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో రెండు పూరి గుడిసెలు కాలిపోయాయి. చైర్‌పర్సన్ అక్కడికి వెళ్లి పరిశీలించి బాధితులు అంకమ్మ, కుర్మయ్యలను పరామర్శించి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున అందించారు. అలాగే వీరికి షెడ్ వేసుకోవడానికి రేకులు కూడా ఇప్పిస్తా నని తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చంద్రమౌళి, సంతోష్‌రాథోడ్, శ్వే తపాండురంగారెడ్డి, నాయకులు భరత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.



కార్మికుడి కుటుంబానికి చెక్కును అందచేస్తున్న దృశ్యం

## కార్మికుడి మృతి.. రూ.21లక్షలు అందజేత

**జిన్నారం, అక్టోబరు 20, ప్రభాతవార్త:** బొల్లారం పారిశ్రామిక వాడలో గల సరస్వతి కెమికల్ పరిశ్రమ గోడౌన్‌లో పని చేస్తున్న కార్మికుడు అమీన్ మండల్ (29) ప్రమాదవశాస్తు బుధవారం మృతి చెందగా గురువారం మృతుని కుటుంబానికి పరిహారంగా 21లక్షల రూపాయలను అందచేశారు. కార్మికుడు అమీన్ మృతి చెందినట్లు తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ నాయకులుకేజెఆర్ ఆనంద కృష్ణారెడ్డి పరిశ్రమలను సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బిజెపి నేత ఆనంద కృష్ణారెడ్డి టిఆర్ఎస్ నేత, కౌన్సిలర్ చంద్రారెడ్డి, టిఆర్ఎస్కెవి రాష్ట్ర నేతరవి సింగ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్‌రెడ్డిలతో కలిసి పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపి బాధిత కార్మికుడి కుటుంబానికి పరిహారంగా 21లక్షల ఇచ్చేలా ఒప్పించడంతో పాటు గురువారం బాధిత కుటుంబ సభ్యులకు పరిహారం అందచేశారు.

## గీతం విద్యార్థినులకు స్కేటింగ్‌లో పతకాలు

**ఒకరికి బంగారు పతకం.. మరొకరికి క్యాంస పతకం**

**పటాన్‌చెరువు, అక్టోబరు 20, ప్రభాతవార్త:** జాతీయ పోటీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థినులు పతకాలు సాధించినట్లు క్రీడల సంచాలకులు కె అరుణ్ కార్తీక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండన సోషల్ సైన్సెస్‌లో బీఏ (సైకాలజీ) ద్వితీయ సంవత్సరంలో విద్యను అందుకుంటున్న విద్యార్థిని క్యాడ్ ఫ్రీస్టైల్ స్కేటింగ్ (ఆర్టిస్టిక్) ఈవెంట్‌లో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొని బంగారు పతకాన్ని కైవశం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాతినిథ్యం వహించిన గీతం విశాఖపట్నంలోని బీటెక్ విద్యార్థిని అన్మిషా భూపతిరాజు అదే పోటీలో కాంస్య పతకాన్ని కైవశం చేసుకున్నట్లు ప్రకటించారు. గీతం విద్యార్థినులు ఇరువురు స్కేటింగ్‌లో బంగారు, కాంస్య పతకాలను సాధించడం పట్ల గీతం ఉపకులపతి ప్రొఫెసర్ దయానం సిద్దపటం, అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, రెడిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తదితరులు ప్రత్యేకంగా విద్యార్థినులను అభినందించినట్లు అరుణ్ కార్తీక్ పేర్కొన్నారు.

## రేపు మనూర్‌లో రక్తదాన శిబిరం

**మనూర్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** ఈ నెల 22వ తారీఖున మండల కేంద్రమైన మనూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సిద్దారెడ్డి యువ సైన్యం బాధ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గంపలి సిద్దారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గత 7 సంవత్సరాలుగా గ్రామంలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ వస్తున్నామని, ఇందులో భాగంగా శనివారం గ్రామంలో ఈ మారు కూడా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. రక్తదానం చేసే వారు శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సిద్దారెడ్డి వినతి చేశారు.

## చాల్కి బిసి సంక్షేమ సంఘం కమిటీ

**న్యాల్‌కల్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** మండలంలోని చాల్కి గ్రామ బిసి సంక్షేమ సంఘం కమిటీని ఏకగ్రీవంగా నియమించినట్లు సంఘం మండల అధ్యక్షులు భోజగొండ శివరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ కమిటి అధ్యక్షులుగా పాండు యాదవ్, ఉపాధ్యక్షులుగా అజారోద్దీన్, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి గోపాల్, కార్యదర్శిగా భారత్, సహ కార్యదర్శిగా రమేష్, గణేష్, సురేష్, అశోక్, నర్సప్ప, బస్వరాజ్‌లను నియమించినట్లు శివరాజ్ ప్రకటించారు. బిసీల అభ్యున్నతికి తన వంతు సహకారం అందిస్తానని అధ్యక్షులుగా ఎన్నికైన పాండు యాదవ్ అన్నారు.

## క్రీడల ద్వారా ఉపాధి పొందడం అభినందనీయం

**ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**తలకొండపల్లి అక్టోబర్20,ప్రభాతవార్త :**

గ్రామాల్లో ఉన్న యువతి యువకులు క్రీడల ద్వారా నైపుణ్యం పొంది ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించడం అభినందనీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన యువకుల సన్మాన కార్యక్ర మంలో జైపాల్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...దేవునిపడకల్ గ్రామానికి చెందిన అంబటి మహేష్ బీచ్ వాలీబాల్ జాతీయ స్థాయి పోటిలో గోల్డ్ మెడల్ సాధించడంతో ఆయ నకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శాలువా కప్పి సన్మానించారు.ఆయనతో పాటు గ్రామంలో వాలిబాల్ పోటిలు ద్వారా కానిస్టేబల్ ఉద్యోగం సంపాదించిన రాం పూర్ కుమార్, శ్రీశైలం డిప్యూటి తహసీల్దార్ ఉద్యోగం సంపాదించిన పులిజాల శ్రీనయ్యతో పాటు మమత మరికొంతమంది ఉద్యోగాలు పొందేందుకు కృషి చేస్తూ ఉండటం గర్వించదగ్గ విషయమన్నారు. గ్రామంలో పెద్ద ఎత్తున యువ త ఉండడంతో వారందరి కోసం క్రీడాస్థలం మరియు ఆటవస్తువులను ఏర్పాటు కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.దేవుని పడకల్ గ్రామం నుంచి నా మతపూర్ వరకు వెళ్లే ఏడు కిలోమీటర్ల రోడ్డు ఫార్మేషన్ రోడ్డు 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామంలోని పెద్ద చెరువు మర మ్మతుల కోసం 18 లక్షల రూపాయలు మంజూరు కావడంతో మరో 2లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే జైపాల్ తెలిపారు.గ్రామ యువకుల కోసం ఎంతో శ్రద్ధ పెట్టి ఆట స్థలంలో ఉచితంగా 1లక్ష రూపాయలు మంజూరు కావ డంతో వాటర్ ట్యాంక్ నిర్మించిన పీఈటి మల్లేష్ దంపతులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సిఐ జాల ఉపేందర్,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్,ఉప సర్పంచ్ తిరుపతి,పిఈటి మల్లేష్,దేవాలయ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి,సర్పంచ్ రమేష్ నాయకులు సత్యం మహేష్,కృష్ణ,అంజయ్య పాల్గొన్నారు.

# యాసంగిలో గోదుమ సాగు.. అధిక దిగుబడికి మేళకువలు

## వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు

**న్యాల్‌కల్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** యాసంగిలో చల్లటి వాతావరణంలో సాగు చేసే పంటల్లో గోధుమ పంట ముక్యమైనది. పంట సాగులో తీసుకోవాల్సిన యాజ మాన్య పద్ధతులపై మండలంలోని బసంత్‌పూర్ గ్రామంలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ యం విజయకుమార్ కేంద్రం శాస్త్రవేత్తలు జి విజయలక్ష్మి, టి లక్ష్మణ్, టి ఫాతిమాలతో కలిసి రైతులకు పలు జాగ్ర త్తలు, సూచనలు చేశారు. శాస్త్రవేత్త యం విజయకుమార్ కథనం ప్రకారం...గోదుమ పంటను అక్టోబరు 15 నుంచి నవంబరు 15వ తేదీలోపు నీటి పారుదల కింద బంకతో కూడిన నేలల్లో విత్తుకోవాలన్నారరు. దేశీయ, స్వల్ప కాలిక రకాలను అక్టోబ రు చివరి వారంలో, దీర్ఘకాలిక రకాలను అక్టోబరు రెండవ పక్షంలో విత్తుకోవడం అనుకూలమన్నారు. గోధుమ సాగులో స్వల్ప, మధ్య కాలిక రకాలైన సొనాలిక, ఎన్,యి,ఎ,డబ్లు-917, ఎన్,యి,ఎ,డబ్లు-295, సాగారి, డి,డబ్లు,ఆర్-162 వంటి రకాలు తెలంగాణ రాష్ట్రంలో సాగుకు అనుకూలమన్నారు. ఎకరానికి 40 కిలోల విత్తన మోతాదు కొరకు నాణ్యమైన విత్తనాన్ని విత్తన శుద్ధి చేసుకుని చదును చేసిన నేలలో వరుసల మధ్య విత్తనాన్ని గొర్రుతో లేదా నాగలి చాళ్లలో కాని ట్రాక్టరుతో నడిచే విత్తే యంత్రముతో విత్తుకోవా లన్నారు. పంటను వత్తే సమయంలో నేలలో తగినంత తేమ ఉండేలా చూసుకో వాలన్నారు. ఎకరాకు 4 నుంచి 6 టన్నుల పశువుల ఎరువుతో పాటు 48 కిలోల నత్రజని, 24 కిలోల బాస్వరం, 16 కిలోల పొటాష్ కలిగిన ఎరువులను వినియోగిస్తే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. నత్రజని ఎరువులను మూడు దఫాలుగా (మొదట విత్తే దఫా, రెండవ దఫా విత్తిన 30 రోజులకు, మూడవ దఫా 50 నుంచి 55 రోజుల మధ్య) విని యోగించాలన్నారు. బరువైన నేలల్లో జింక్ దాతులోపంను సవరించుకుటకు ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ మందును ఆఖరి దుక్కిలోవేసి కలయదున్ను కోవాలన్నారు. ధాతువు లోపించిన గోధుమ పంటలో ఈనెలు పసుపు రంగులోకి మారి, పెళుసుగా తయారవుతాయని, అందుకు ధాతువు నివారణకు 2 గ్రామాల జింక్ సల్ఫేట్ ద్రవణాన్ని ఒక లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పంటపై పిచికారి చేసుకోవాలన్నారు. గోధుమ పంటను చెరుకు పంటలో అంతర్ పంటగా సాగుచేసుకోవచ్చున్నారు. గోధుమ పంటకు తృుప్పు తెగులు ఆశించే అవకాశాలు ఉంటాయని, ఆకులు, తొడిమ, కాండం మీద రెండు వైపులా గోధుమ రంగు కలిగిన చిన్న చిన్న ఉబ్బెత్తు మచ్చలు కానవస్తే తెగులు సోకినట్లు గుర్తించి తెగులు నివారణకు లీటరు నీటిలో 2.5 గ్రాముల మాంకోజెబ్‌ను పంటపై పిచికారి చేసుకోవాలని శాస్త్రవేత్త యం విజయకుమార్ సూచించారు.


